# కెల్ప్ అడవులు.. సముద్ర జీవులకు ఆవాసాలు

## పర్యావరణం-జీవ వైవిధ్యం

**అటవీ హక్కుల చట్టం-సవాళ్లు**

- షెడ్యూల్డ్ తెగలు ఇతర సంప్రదాయ అటవీ నివాసుల చట్టం 2006ను అటవీ హక్కుల చట్టం అని కూడా పిలుస్తారు.
- ఇది దేశంలోని అటవీ నివాసితులకు సాధికారత కల్పించడానికి ఉద్దేశించింది.
- ఇది అమలు చేసిన 16 సంవత్సరాల తర్వాత కూడా సవాళ్లు మిగిలి ఉన్నాయి.



- కొన్ని రాష్ట్రాలే కమ్యూనిటీ ఫారెస్ట్ రీసోర్స్ హక్కులను సమర్థంగా గుర్తించాయని ఇటీవల ఓ అధ్యయనం వెలుగులోకి తెచ్చింది.
- ఈ హక్కుల ఉల్లంఘనలు అనేక ప్రాంతాల్లో కొనసాగుతున్నాయి. ఇది చట్టం లక్ష్యాలను దెబ్బతీస్తుంది.

**కమ్యూనిటీ ఫారెస్ట్ రీసోర్స్ హక్కుల ప్రస్తుత స్థితి**

- మూడు రాష్ట్రాలే కమ్యూనిటీ ఫారెస్ట్ రీసోర్స్ హక్కులను గుర్తించాయి.
- ఈ హక్కులు అమలు చేసిన ఏకైక రాష్ట్రం మహారాష్ట్ర.
- ఇతర రాష్ట్రాలు చాలా తక్కువ పురోగతి చూపిస్తున్నాయి. ఉదా: ఛత్తీస్‌గఢ్, ఒడిశా వరుసగా 36 శాతం, 10 శాతం కమ్యూనిటీ ఫారెస్ట్ రీసోర్స్ ప్రాంతాలను గుర్తించాయి.
- మధ్యప్రదేశ్, కర్ణాటకతో సహా అనేక రాష్ట్రాలు ఇంకా ఎటువంటి హక్కులను గుర్తించలేదు.

## తెల్ల రెక్కల బాతులు

- అసోంలోని డెహింగ్ పట్కై జాతీయ ఉద్యానవనంలో ఇటీవల అరుదైన తెల్లటి రెక్కలు ఉన్న బాతుల జత కనిపించింది.
- దీన్ని డియోహాన్ అని కూడా పిలుస్తారు.
- ఇది దక్షిణ, ఆగ్నేయాసియాలోని దట్టమైన అడవుల్లో ప్రధానంగా కనిపించే అరుదైన, అంతరించిపోతున్న జాతి.
- ఇది అసోం రాష్ట్ర పక్షి.
- ఇవి చిత్తడి నేలలు, నెమ్మదిగా ప్రవహించే వాగులు, దట్టమైన ఉష్ణమండల అడవుల్లోని కాలువల్లో నివసిస్తాయి.
- దేశంలోని వీటి జనాభా ప్రధానంగా అసోంలోని నమేరి జాతీయ పార్కు, డెహింగ్ పట్కై జాతీయ పార్కులో కనిపిస్తుంది.
- దేశంలో కాకుండా భూటాన్, థాయ్‌లాండ్, వియత్నాం, మయన్మార్ ఇతర ఆగ్నేయాసియా దేశాల్లో కూడా కనిపిస్తాయి.
- ఈ మధ్య కాలంలో అటవీ విస్తీర్ణం తగ్గటం వల్ల వాటి సహజ ఆవాసాలు నాశనం అయ్యి జనాభా తగ్గింది. ఈ పక్షులు అనేక ప్రాంతాల్లో వేటకు గురయ్యాయి.



- వాటి ఆవాసాల సమీపంలో జరుగుతున్న మానవ కార్యకలాపాలు ఆవాసాల క్షీణతకు దారి తీశాయి.
- ఐయూసీఎన్ ప్రకారం ప్రస్తుతం ఇవి అంతరించిపోతున్నాయి.
- నిష్క్రియాత్మక శబ్ద పర్యవేక్షణ, నివాస పరిరక్షణ వ్యూహాల ద్వారా ఈ పక్షులను ట్రాక్ చేయడం, రక్షించడంపై దృష్టి సారించి 2018లో వైట్-వింగ్డ్ డక్ రికవరీ ప్రాజెక్ట్ ప్రారంభించారు.



- కేరళలోని పరంబికుళం టైగర్ రిజర్వ్‌లో అటవీ శాఖ ఇటీవల నిర్వహించిన జంతుజాల సర్వేలో 15 కొత్త జాతులు జీవ వైవిధ్య రికార్డుల్లోకి చేరాయి.
- కేరళలోని పశ్చిమ కనుమల్లో ఉన్న ఒక రక్షిత ప్రాంతం.
- దాదాపు 643.66 చదరపు కిలో మీటర్లలో విస్తరించి ఉంది. ఇది పులుల అభయారణ్యం, అంతరించిపోతున్న జాతులకు కీలక నివాసంగా పని చేస్తుంది.

## పరంబికుళం టైగర్ రిజర్వ్

- దీనికి తమిళనాడులోని అన్నామలై టైగర్ రిజర్వ్‌తో సరిహద్దులు ఉన్నాయి.
- ఇది ఎత్తుపల్లాల కొండలు, లోయలు, నదులు, జలాశయాలు కలిగి ఉంది. వృక్షజాలం, జంతుజాలానికి వైవిధ్యమైన పర్యావరణ వ్యవస్థను అందిస్తుంది.
- టేకు, రోజ్‌వుడ్, గంధపుచెక్క, వెదురు అడవులతో సహా విభిన్న వృక్ష సంపదను కలిగి ఉంది.
- ప్రపంచంలోని పురాతన, అతిపెద్ద టేకు చెక్కల్లో ఒకటైన కన్నిమార టేకుకు నిలయంగా ఉంది. ఇది 450 సంవత్సరాలకు పైగా పురాతనమైంది.
- దీనిలో బెంగాల్ పులి, భారతీయ చిరుతపులి, ఆసియా ఏనుగు, ఎలుగుబంటి, గౌర్, సాంబార్ జింక, నీలగిరి తహర్, సింహం తోక గల మకాక్ వంటి జంతుజాలం కలదు.
- దీనిలో మలబార్ పైడ్ హార్న్‌బిల్, గ్రేట్ ఇండియన్ హార్న్‌బిల్, గ్రే-హెడ్ ఫిష్ ఈగల్‌తో సహా 250కు పైగా పక్షి జాతులు ఉన్నాయి.
- కింగ్‌కోబ్రా, ఇండియన్ రాక్ పైథాన్, వివిధ తాబేళ్ల వంటి సరీసృపాలు ఉన్నాయి.

**గ్రూప్స్, గ్రూప్-డి ప్రత్యేకం**

**కరెంట్ అఫైర్స్**

## అనైముడి షోలా జాతీయ ఉద్యానవనం

- కేరళ జల సంస్థ వట్టవాడలోని సిలంధి నదిపై చెక్‌డ్యాం నిర్మించాలనే ప్రణాళిక కారణంగా ఈ ఉద్యానవనం వార్తల్లో నిలిచింది.
- ఈ డ్యామ్‌కు ఉద్యానవనం నుంచి 0.0442 హెక్టార్ల అటవీ భూమిని ఉపయోగించాల్సి ఉంటుంది.
- ఇది కేరళలోని ఇడుక్కి జిల్లాలో మున్నార్ పట్టణానికి సమీపంలో ఉంది. ఎరవికులం జాతీయ పార్కు కాంప్లెక్స్ లోపల ఉంది.
- ఈ ఉద్యానవనం పశ్చిమ కనుమల పర్వత శ్రేణిలో భాగం.
- ఇది యునెస్కో వారసత్వ ప్రదేశం.
- దాదాపు 7.5 చ.కి.మీ విస్తీర్ణంలో కలదు. పెరియార్, పంబర్ నదులతో సహా ఈ ప్రాంతంలోని అనేక నదులకు పరివాహక ప్రాంతంగా పని చేస్తుంది.
- ఈ ఉద్యానవనం పశ్చిమ కనుమల పర్యావరణ వ్యవస్థలో ఒక ముఖ్యమైన భాగం.
- స్థానిక, అంతరించిపోతున్న జాతులకు కీలక ఆవాసంగా పని చేస్తుంది.
- ఈ ఉద్యానవనంలో ఉష్ణమండల పర్వత అడవులు, గడ్డి భూములు, షోలా అడవులతో సహా విభిన్న వృక్షాలు ఉన్నాయి.
- దీనిలో క్షీరదాలు, పక్షులు, సరీసృపాలు, ఉభయచరాలతో పాటు నీలగిరి తహర్, సింహం తోక గల మకాక్ వంటి అంతరించిపోతున్న జాతులు ఉన్నాయి.



## సముద్ర వేడి గాలులు

- పశ్చిమ ఆస్ట్రేలియా తీరంలో సముద్ర వేడి గాలులు 2025, జనవరిలో 30,000 కంటే ఎక్కువ చేపల మరణానికి దారి తీస్తాయి. 2024, సెప్టెంబర్‌లో ప్రారంభమైన ఈ వేడి గాలులు ఇప్పటికీ కొనసాగుతున్నాయి.
- సముద్ర వేడి గాలులు అనేవి తీవ్రమైన వాతావరణ సంఘటనలు.
- వీటిలో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రత కనీసం ఐదు రోజులు వరుసగా సగటు కంటే 3 నుంచి 4 డిగ్రీల సెల్సియస్ పెరుగుతుంది.
- ఈ సంఘటనలు వారాలు, నెలలు లేదా సంవత్సరాల పాటు కొనసాగవచ్చు. - సముద్ర పర్యావరణ వ్యవస్థలను ప్రభావితం చేస్తాయి.
- జాతీయ మహా సముద్రం, వాతావరణ యంత్రాంగం ప్రకారం వాతావరణ మార్పుల కారణంగా సముద్ర వేడి గాలులు తరచుగా తీవ్రంగా, దీర్ఘకాలం కొనసాగుతూ వస్తున్నాయి.

**కారణాలు..**

- సముద్రం ఉష్ణ తరంగాలు తీవ్రతరం కావడానికి ప్రధాన కారణం వాతావరణ మార్పులు.
- ప్రపంచ ఉష్ణోగ్రతలు పారిశ్రామికీకరణకు ముందు స్థాయిల కంటే 1.3 డిగ్రీల సెల్సియస్ పెరగడంతో మహా సముద్రాల్లో 90 శాతం అదనపు వేడి చేరింది.
- దీని ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా సగటు సముద్ర ఉపరితల ఉష్ణోగ్రత 1850 నుంచి 0.9 డిగ్రీల సెల్సియస్, గత 4 దశబ్దాల్లో 0.6 డిగ్రీల సెల్సియస్ పెరిగిందని కోపర్నికస్ క్లైమేట్ ఛేంజ్ సర్వీస్ తెలిపింది.
- గ్లోబల్ వార్మింగ్ 1.5 డిగ్రీల సెల్సియస్‌కు చేరుకుంటే సముద్ర వేడి తరంగాల సంఖ్య 16 రెట్లు పెరుగుతుందని, 2 డిగ్రీల సెల్సియస్‌కు చేరుకుంటే 23 రెట్లు పెరుగుతుందని 2018 అధ్యయనం అంచనా వేసింది.

**వేడి తరంగాల ప్రభావం**


- సముద్ర పర్యావరణ వ్యవస్థలపై సముద్ర ఉష్ణ తరంగాలు తీవ్రమైన పరిణామాలను కలిగిస్తాయి.
- 2010-11లో పశ్చిమ ఆస్ట్రేలియాలో వీచిన వేడి గాలులు చేపల మరణానికి కారణమయ్యాయి.
- సముద్ర జీవులకు కీలకమైన ఆవాసాలుగా పని చేసే కెల్ప్ అడవులను నాశనం చేశాయి.
- ఈ వేడి గాలులు పగడపు బ్లీచింగ్‌కు కూడా దోహదం చేస్తాయి. ఇది పగడాలను బలహీనపరుస్తుంది.
- 2024లో గ్రేట్ బ్యారియర్ రీఫ్ విపత్తు పగడకు బ్లీచింగ్‌ను ఎదుర్కొంది.

## దిబ్రు-సైఖోవా జాతీయ ఉద్యానవనం

- దిబ్రు-సైఖోవా జాతీయ ఉద్యానవనంలో చమురు, సహజ వాయువులు అన్వేషించడానికి, వెలికితీసేందుకు ఆయిల్ ఇండియా లిమిటెడ్ అనుమతి తిరస్కరించిన తర్వాత అదే బావిలో పరిశోధనా, అధ్యయనం నిర్వహించడానికి దరఖాస్తు చేసుకుంది.
- ఇది అసోంలోని దిబ్రూఘర్, టిన్సుకియా జిల్లాలో ఉన్న జాతీయ ఉద్యానవనం, బయోస్పియర్ రిజర్వ్.
- ఈ ఉద్యానవనం ఉత్తరాన బ్రహ్మపుత్ర, లోహిత్ నదులు దక్షిణాన దిబ్రు నది సరిహద్దులుగా కలిగి ఉంది.
- ఇది ఈశాన్య భారత్‌లోని అతిపెద్ద సాలిక్స్ చిత్తడి అడవి.

**పరిరక్షణ చరిత్ర**

- 1890 ప్రాంతాన్ని దిబ్రూ రిజర్వ్ ఫారెస్ట్‌గా ప్రకటించారు.
- 1997 దిబ్రూ-సైఖోవా బయోస్పియర్ రిజర్వ్ ప్రకటించబడింది.



- 1999 అభయారణ్యం ప్రాంతాన్ని జాతీయ ఉద్యానవనంగా ప్రకటించారు.
- ఇది తేమతో కూడిన మిశ్రమ అర్ధ సతత హరిత అడవులు, తేమతో కూడిన మిశ్రమ ఆకురాల్చే అడవులు, కెన్‌బ్రేక్‌లు, గడ్డి భూములను కలిగి ఉంది.
- దీనిలో బెంగాల్ పులి, మేఘాల చిరుత పులి, ధోలే, హులాక్ గిబ్బన్, గంగా డాల్ఫిన్ మొదలైన జంతుజాలం ఉంది.
- మిషింగ్స్, సోనోవాల్ కచారీస్, డియోరిస్ వంటి అనేక స్థానిక గిరిజన సంఘాలు, తెగలు ఈ ఉద్యానవనం పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్నారు.

**మఖానా**

- కేంద్ర బడ్జెట్ 2025 మఖానా బోర్డ్ ఏర్పాటును ప్రకటించింది.
- మఖానా (ఫాక్స్ నట్) అనేది ముళ్ల నీటి కలువ మొక్కకు చెందిన ఎండిన విత్తనం.
- ఇది దక్షిణ, తూర్పు ఆసియా అంతటా మంచినీటి చెరువులు, సరస్సులు, చిత్తడి నేలల్లో పెరుగుతుంది.
- బయట విత్తన పొర నల్లగా ఉంటుంది. అందుకే దీన్ని తరచుగా 'నల్ల వజ్రం' అని కూడా పిలుస్తారు.
- మిథిలా మఖానా 2022లో జియోగ్రాఫికల్ ఇండికేషన్ ట్యాగ్‌ను అందుకుంది.
- భారత్‌లోని మఖానాలో 90 శాతం బీహార్ ఉత్పత్తి చేస్తుంది.
- మఖానా బీహార్‌తో పాటు అసోం, మణిపూర్, పశ్చిమ బెంగాల్, త్రిపుర, ఒడిశాతో పాటు నేపాల్, బంగ్లాదేశ్, చైనా, జపాన్, కొరియాలో కూడా పెరుగుతుంది.

**మఖానా సాగుకు వాతావరణ పరిస్థితులు**

- 20-35 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత ఉండాలి.
- 100-250 సెం.మీ వర్షపాతం నమోదవ్వాలి.
- 50-90 శాతం తేమ కలిగి ఉండాలి.

**మఖానా బోర్డు**

- మఖానా పరిశ్రమను అభివృద్ధి చేయడానికి మఖానా బోర్డుకు 100 కోట్లు కేటాయించారు.

**లక్ష్యాలు**

- ఎగుమతి ఆధారిత ఉత్పత్తిలో రైతులకు శిక్షణ ఇవ్వడం, రైతు ఉత్పత్తిదారుల సంస్థలకు సహాయం అందించడం.
- ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లలో పెట్టుబడులను ఆకర్షించడం.
- ఎగుమతి మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం (బీహార్ విమానాశ్రయాల్లో సరుకు రవాణా సౌకర్యాలు)
- రైతులకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడటం.
- ఉత్పత్తి, ప్రాసెసింగ్‌ను పెంచడం.
- ఉత్పత్తిని పెంచడానికి వ్యవసాయ పద్ధతులను మెరుగుపరచడం.

**- అమిగోస్ సౌజన్యంతో ...**

## విద్య, ఉద్యోగ సమాచారం

### ఐఐటీలో...

రూర్కీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 55
- పోస్టులు: జూనియర్ టెక్నికల్ సూపరింటెండెంట్, అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్, జేఈ, జూనియర్ ల్యాబ్ అసిస్టెంట్ తదితరాలు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: ఏప్రిల్ 7
- వెబ్‌సైట్: www.iitr.ac.in

### గోవా షిప్‌యార్డ్‌లో...

గోవా షిప్‌యార్డ్ లిమిటెడ్‌లో డైరెక్ట్/ఫిక్స్‌డ్ టర్మ్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 15
- పోస్టులు: సీజీఎం, డీజీఎం, సీనియర్ మేనేజర్, మేనేజర్, డిప్యూటీ మేనేజర్ తదితరాలు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: మార్చి 27
- వెబ్‌సైట్: www.goashipyard.in

### మెదక్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో...

మెదక్‌లోని ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో ఫిక్స్‌డ్ టర్మ్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 7
- పోస్టులు: అనాలసిస్ ఇంజినీర్, డిజైన్ ఇంజినీర్, డిజైన్ అసిస్టెంట్
- విభాగాలు: మెకానికల్, ఎలక్ట్రికల్
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: ఏప్రిల్ 4
- వెబ్‌సైట్: www.avnl.co.in

### ఐఐటీలో...

రూర్కీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 10
- పోస్టులు: లైబ్రేరియన్, మెడికల్ ఆఫీసర్, అసిస్టెంట్ రిజిస్ట్రార్, టెక్నికల్ ఆఫీసర్
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: ఏప్రిల్ 7
- వెబ్‌సైట్: https://iitr.ac.in/careers

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

**పోటీ పరీక్షల ప్రత్యేకం**

● గ్రూప్-డి, హైకోర్టు : తెలంగాణ ఉద్యమ చరిత్ర, కరెంట్ అఫైర్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# ఆర్టికల్ 13 (1) ప్రకారం శాసనం/చట్టం అంటే ?

**గ్రూప్స్, గ్రూప్-డి ప్రత్యేకం**

**పాలిటీ**

## ఇండియన్ పాలిటీ - ప్రాథమిక హక్కులు

### మార్చి 13 తరువాయి

**27. సుప్రీంకోర్టు ఏ కేసు సందర్భంగా రాజ్యం వివరణను స్పష్టంగా పేర్కొన్నది?**
ఎ) అజయ్‌హాసియా vs ఖలీద్ ముజీబ్ కేసు
బి) డీపీ వాద్వా vs స్టేట్ ఆఫ్ బీహార్ కేసు
సి) సజ్జన్ సింగ్ vs స్టేట్ ఆఫ్ రాజస్థాన్ కేసు
డి) మినర్వామిల్స్ vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు

**28. 1981లో జస్టిస్ భగవతి నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం అజయ్ హాసియా కేసులో రాజ్యం/రాజ్య సంస్థకు ఇచ్చిన వివరణకు సంబంధించి సరైన జవాబును గుర్తించండి.**
ఎ. ఒక సంస్థ చేస్తున్న మొత్తం ఖర్చును రాజ్యం ఇస్తున్నప్పుడు దాన్ని రాజ్య సంస్థగా పేర్కొనవచ్చు
బి. ఒక సంస్థపై రాజ్యం పూర్తి నియంత్రణను కలిగి ఉన్నట్లయితే దాన్ని రాజ్యం సంస్థగా పేర్కొనవచ్చు
సి. ఒక సంస్థ పూర్తి మూలధనపు వాటా ప్రభుత్వం కలిగి ఉంటే దాన్ని రాజ్యం ఏజెన్సీగా పేర్కొనవచ్చు
ఎ) ఎ, బి, సి బి) ఎ, బి
సి) ఎ, సి డి) బి, సి

**29. ఒక సంస్థ నిర్వహిస్తున్న కార్యకలాపాలు ప్రజాప్రాముఖ్యత కలిగి, ప్రభుత్వ కార్యక్రమాలతో సంబంధం ఉన్నప్పుడు దాన్ని కూడా రాజ్య సంస్థగా పేర్కొనవచ్చనని సుప్రీంకోర్టు ఏ కేసు సందర్భంగా తీర్పునిచ్చింది.**
ఎ. ఈశ్వరీబాయ్ పటేల్ Vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు
బి. ఎస్ఆర్ బొమ్మై Vs యూనియన్ ఆఫ్ ఉత్తర ప్రదేశ్ కేసు
సి. ప్రకాశ్‌కదం Vs స్టేట్ ఆఫ్ ఉత్తరప్రదేశ్ కేసు
డి. అజయ్ హాసియా Vs ఖలీద్ ముజీబ్ కేసు


**30. న్యాయవ్యవస్థ (Judiciary system) కూడా రాజ్యాంగం పరిగణింపబడుతుంది అని సుప్రీంకోర్టు ఏ కేసు సందర్భంగా తీర్పునిచ్చింది?**
ఎ) జస్టిస్ రంగనాథ్ మిశ్రా Vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు
బి) ఏఆర్ అంతులే Vs ఆర్ఎస్ నాయక్ కేసు
సి) దేవాలాల్ Vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు
డి) శంకరీ ప్రసాద్ Vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు

**31. సుఖ్‌దేవ్ సింగ్ Vs భగత్‌రాం (1975) కేసులో సుప్రీంకోర్టు దేన్ని రాజ్యం/రాజ్య సంస్థగా పేర్కొంది?**
ఎ. ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కమిషన్
బి. ఇండస్ట్రియల్ ఫైనాన్షియల్ కార్పొరేషన్
సి. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్
డి. వాలెంటరీ ఆర్గనైజేషన్స్
ఎ) ఎ, బి, సి, డి బి) ఎ, బి, సి
సి) ఎ, సి, డి డి) బి, సి, డి

**32. పౌరుల ప్రాథమిక హక్కులను ఉల్లంఘించే ఆదేశాలను న్యాయస్థానం జారీ చేయరాదని ఏ కేసు సందర్భంగా సుప్రీం కోర్టు కీలక తీర్పునిచ్చింది?**
ఎ) టీఎంఏ పాయ్ Vs స్టేట్ ఆఫ్ కర్ణాటక కేసు
బి) శంకరీ ప్రసాద్ Vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు
సి) ఏఆర్ అంతులే Vs ఆర్ఎస్ నాయక్ కేసు
డి) నందినీ సతపతి Vs స్టేట్ ఆఫ్ ఒరిస్సా కేసు

**33. ప్రాథమిక హక్కులు అనేవి ప్రభుత్వానికి, ప్రభుత్వరంగ సంస్థలకు వ్యతిరేకంగా లభిస్తాయి తప్ప, ప్రైవేటు సంస్థలు, ప్రైవేట్ వ్యక్తులకు వ్యతిరేకంగా లభించవని సుప్రీం కోర్టు ఏ కేసు సందర్భంగా తీర్పునిచ్చింది?**
ఎ) రాజ్‌నారాయణ్ సింగ్ Vs ఇందిరాగాంధీ కేసు
బి) షం దాసాని Vs సెంట్రల్ బ్యాంక్ కేసు
సి) మేనకాగాంధీ Vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు
డి) మినర్వామిల్స్ Vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు

**34. కింది అంశాల్లో సరైన జవాబును గుర్తించండి.**
ఎ) ఆర్టికల్ 13 ప్రకారం ప్రాథమిక హక్కులకు వ్యతిరేకమైన శాసనాలు చెల్లుబాటు కావు
బి) ఆర్టికల్ 13 (1) ప్రకారం రాజ్యాంగం అమల్లోకి వచ్చిన వెంటనే అంతవరకు అమల్లో ఉన్న చట్టాల్లో ప్రాథమిక హక్కులకు భంగం కలిగించే నిబంధనలు ఉంటే ఆ మేరకు ఆ చట్టాలు చెల్లుబాటు కావు
సి) ఆర్టికల్ 13 (2) ప్రకారం ప్రాథమిక హక్కులను ఉల్లంఘించే విధంగా ప్రభుత్వం ఎలాంటి చట్టాలను రూపొందించరాదు
డి) ఆర్టికల్ 13(3) ప్రకారం శాసనం/చట్టం అనే పదాన్ని నిర్వచించారు
ఎ) ఎ, బి, సి బి) ఎ, బి, సి, డి
సి) ఎ, సి, డి డి) ఎ, బి, డి




**35. ప్రభుత్వ రూల్స్, రెగ్యులేషన్స్, నోటిఫికేషన్స్, ప్రభుత్వం గుర్తించిన చట్టబద్ధత ఉన్న ప్రజల ఆచార వ్యవహారాలను శాసనంగా గుర్తించవచ్చని రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ పేర్కొంటుంది?**
ఎ) ఆర్టికల్ 13 (1)
బి) ఆర్టికల్ 13 (2)
సి) ఆర్టికల్ 13 (3)
డి) ఆర్టికల్ 13 (4)

**36. ఆర్టికల్ 13 (1) ప్రకారం శాసనం / చట్టం అంటే?**
ఎ. ఆర్టికల్ 123 ప్రకారం రాష్ట్రపతి జారీ చేసే ఆర్డినెన్స్
బి. ఆర్టికల్ 213 ప్రకారం రాష్ట్ర గవర్నర్ జారీ చేసే ఆర్డినెన్స్
సి. పార్లమెంట్ రూపొందించిన శాసనం
డి. రాష్ట్ర శాసనసభ రూపొందించిన శాసనం
ఎ) ఎ, బి బి) సి, డి
సి) ఎ, బి, సి, డి డి) ఎ, సి, డి

**37. ఇందిరాగాంధీ ప్రభుత్వం రాజ్యాంగానికి ఆర్టికల్ 13 (4)ను ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా చేర్చారు?**
ఎ) 24వ రాజ్యాంగ సవరణ చట్టం 1971
బి) 25వ రాజ్యాంగ సవరణ చట్టం 1971
సి) 26వ రాజ్యాంగ సవరణ చట్టం 1971
డి) 42వ రాజ్యాంగ సవరణ చట్టం 1976

**38. సుప్రీంకోర్టు తొలిసారి న్యాయసమీక్ష అధికారాన్ని ఏ కేసు సందర్భంగా వినియోగించింది?**
ఎ) చంపకం దొరై రాజన్ vs స్టేట్ ఆఫ్ తమిళనాడు
బి) బాబూలాల్ పరాటే vs స్టేట్ ఆఫ్ బాంబే
సి) శంకరీప్రసాద్ vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు
డి) మినర్వామిల్స్ vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు

**39. ఆర్టికల్ 368 ప్రకారం జరిగే రాజ్యాంగ సవరణ చట్టాలు ఆర్టికల్ 13 పరిధిలోకి రావు అని రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ పేర్కొంటుంది?**
ఎ) ఆర్టికల్ 13 (1)
బి) ఆర్టికల్ 13 (2)
సి) ఆర్టికల్ 13 (3)
డి) ఆర్టికల్ 13 (4)

**40. గోలక్ నాథ్ Vs స్టేట్ ఆఫ్ పంజాబ్ కేసులో ఏ రాజ్యాంగ సవరణ చట్టాన్ని సుప్రీం కోర్టులో సవాల్ చేయడం జరిగింది?**
ఎ) 17వ రాజ్యాంగ సవరణ చట్టం
బి) 21వ రాజ్యాంగ సవరణ చట్టం
సి) 24వ రాజ్యాంగ సవరణ చట్టం
డి) 25వ రాజ్యాంగ సవరణ చట్టం

**41. ఆర్టికల్ 368 ప్రకారం జరిపే రాజ్యాంగ సవరణ చట్టాలు కూడా ఆర్టికల్ 13 పరిధిలోకి వస్తాయని ప్రాథమిక హక్కులను ఉల్లంఘించే విధంగా రాజ్యాంగ సవరణలు చేసే హక్కు పార్లమెంట్‌కు లేదని సుప్రీంకోర్టు ఏ కేసు సందర్భంగా కీలకమైన తీర్పునిచ్చింది?**
ఎ) ఎస్ఆర్ బొమ్మై vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు
బి) గోలక్ నాథ్ vs స్టేట్ ఆఫ్ పంజాబ్ కేసు
సి) సజ్జన్ సింగ్ vs స్టేట్ ఆఫ్ రాజస్థాన్ కేసు
డి) బేలా బెనర్జీ vs స్టేట్ ఆఫ్ పశ్చిమ బెంగాల్ కేసు

**42. ప్రభుత్వం రూపొందించిన శాసనాల్లో ఏదైనా భాగంగాని, నియమం కాని ప్రాథమిక హక్కులకు వ్యతిరేకంగా ఉన్నప్పుడు వ్యతిరేకంగా ఉన్న భాగం నియమాన్ని మాత్రమే వేరుచేసి, అది చెల్లుబాటు కాదని న్యాయస్థానం తీర్పునివ్వడాన్ని ఏమంటారు?**
ఎ) Doctrine of Introvert
బి) Doctrine of Individuality
సి) Doctrine of Separability
డి) Doctrine of Decode

**43. మిథు vs స్టేట్ ఆఫ్ పంజాబ్ కేసులో ఐపీసీ లోని ఏ సెక్షన్ ప్రాథమిక హక్కుల్లోని సమానత్వపు హక్కుకు వ్యతిరేకమని సుప్రీంకోర్టు తీర్పునివ్వడంలో తొలగించారు?**
ఎ) సెక్షన్ 302 బి) సెక్షన్ 303
సి) సెక్షన్ 304 డి) సెక్షన్ 305

**44. చట్టసభలు రూపొందించిన శాసనాలు రాజ్యాంగ వ్యతిరేకమని న్యాయస్థానాలు తీర్పునిచ్చిన తర్వాత కూడా అదే శాసనాన్ని మార్పులు, చేర్పులు చేసి శాసనంగా తీసుకు వస్తే ప్రత్యక్షంగా ఒప్పుకానిది పరోక్షంగా కూడా ఒప్పుకాదని పేర్కొనడాన్ని ఏ విధంగా చెప్పవచ్చు?**
ఎ) Colorable Legislation
బి) Colorable Liality
సి) Legislation with Decode
డి) Legislation Docket

**45. సుప్రీంకోర్టు తొలిసారి 'Colorable Legislation' గురించి ఏ కేసు సందర్భంగా పేర్కొంది?**
ఎ) సజ్జనార్ రీతూ దేశీయ vs స్టేట్ ఆఫ్ పంజాబ్ కేసు
బి) నారాయణదేవ్ vs స్టేట్ ఆఫ్ ఒరిస్సా కేసు
సి) ప్రఫుల్ల కుమార్ మహంత vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు
డి) నందినీ సతపతి vs స్టేట్ ఆఫ్ ఒరిస్సా కేసు

**46. Doctorine of Eclipse (గ్రహణ సిద్ధాంతం) గురించి సుప్రీంకోర్టు ఏ కేసులో పేర్కొన్నది?**
ఎ. రణదేవ్ ఖుల్లాన్ vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు
బి. బాలాజీ రాఘవన్ vs స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కేసు
సి. భికాజీ నారాయణ్ vs స్టేట్ ఆఫ్ మధ్యప్రదేశ్ కేసు
డి. రాజ్ నారాయణ్ సింగ్ vs ఇందిరా గాంధీ కేసు

**47. Doctorine of Wavier (హక్కులను వదులుకునే సిద్ధాంతం) గురించి సుప్రీం కోర్టు ఏ కేసు సందర్భంగా పేర్కొంది?**
ఎ) బేహారం vs స్టేట్ ఆఫ్ బాంబే కేసు
బి) మునిస్వామి అయ్యర్ vs స్టేట్ ఆఫ్ కేరళ కేసు
సి) రణబీర్ సింగ్ vs స్టేట్ ఆఫ్ పంజాబ్ కేసు
డి) దిశా మిశ్రా vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు

**48. రాజ్యాంగం అమల్లోకి రాకముందు చేసిన శాసనాలు రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తరువాత కూడా ప్రభుత్వం కొనసాగించడాన్ని ఏమంటారు?**
ఎ) గ్రహణ సిద్ధాంతం
బి) అధికార పృథక్కరణ సిద్ధాంతం
సి) పరిత్యజించే సిద్ధాంతం
డి) తప్పించుకునే సిద్ధాంతం

**49. ప్రాథమిక హక్కులకు సంబంధించి కింది వాటిలో సరైన జవాబును గుర్తించండి.**
ఎ) ప్రారంభ భారత రాజ్యాంగంలో 7 రకాల ప్రాథమిక హక్కులను పేర్కొన్నారు
బి) ప్రస్తుతం రాజ్యాంగంలో ఉన్న ప్రాథమిక హక్కులు 6 రకాలుగా ఉన్నవి
సి) ఆస్తి హక్కును ప్రాథమిక హక్కుల జాబితా నుంచి ఇందిరాగాంధీ ప్రభుత్వం తొలగించింది
డి) ప్రాథమిక హక్కుల రక్షణకు న్యాయస్థానాలు జారీ చేసే ఆదేశాలను రిట్స్ అంటారు
ఎ) ఎ, బి, సి బి) ఎ, బి, సి, డి
సి) ఎ, బి, సి, డి డి) ఎ, సి, డి

**50. రాజ్యాంగంలో పేర్కొన్న ప్రాథమిక హక్కులు, వాటి వివరణకు సంబంధించి ఆర్టికల్స్‌లో సరైన జవాబును గుర్తించండి.**
ఎ. స్వేచ్ఛా, స్వాతంత్ర్యపు హక్కు — 1. ఆర్టికల్స్ 23 నుంచి 24
బి. పీడనాన్ని నిరోధించే హక్కు — 2. ఆర్టికల్ 32
సి. రాజ్యాంగ పరిహారపు హక్కు — 3. ఆర్టికల్స్ 19 నుంచి 22
డి. సమానత్వపు హక్కు — 4. ఆర్టికల్స్ 14 నుంచి 18
ఎ) ఎ-3, బి-1, సి-2, డి-4
బి) ఎ-1, బి-3, సి-2, డి-4
సి) ఎ-3, బి-1, సి-4, డి-2
డి) ఎ-2, బి-1, సి-3, డి-4

**51. రాజ్యాంగంలో పేర్కొన్న ప్రాథమిక హక్కులు, వాటి వివరణకు సంబంధించి కింది వాటిలో సరైన జవాబును గుర్తించండి.**
ఎ. ఆస్తి హక్కు — 1. ఆర్టికల్స్ 29 నుంచి 30
బి. విద్యా సాంస్కృతిక హక్కు — 2. ఆర్టికల్ 25 నుంచి 28
సి. మత స్వాతంత్ర్యపు హక్కు — 3. ఆర్టికల్ 31
ఎ) ఎ-2, బి-1, సి-3
బి) ఎ-3, బి-2, సి-1
సి) ఎ-3, బి-1, సి-2
డి) ఎ-1, బి-3, సి-2

**సమాధానాలు**

| | | | | |
|---|---|---|---|---|
| 27.ఎ | 28.ఎ | 29.డి | 30.బి | 31.బి |
| 32.సి | 33.బి | 34.బి | 35.ఎ | 36.సి |
| 37.ఎ | 38.సి | 39.డి | 40.ఎ | 41.బి |
| 42.సి | 43.బి | 44.ఎ | 45.బి | 46.సి |
| 47.ఎ | 48.ఎ | 49.సి | 50.ఎ | 51.సి |

శైలేందర్ రెడ్డి
ఫ్యాకల్టీ
ఏకెఆర్ స్టడీసర్కిల్, వికారాబాద్